క్లుప్తంగా

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఖమ్మం సహకారనగర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నగరంలోని మహిళా డిగ్రీ కళాశాలలో రక్తహీనత పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.పద్మావతి తెలిపారు. ప్రముఖ ప్రసూతి వైద్యులు ఎస్‌కె.రెహనాబేగం, రామినేని సబితలు పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం వైద్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెల్త్ సెంటర్ బాధ్యులు పోట్ల కృష్ణవేణి, విద్యా ప్రవీణ, పద్మారాణి, మార్జియానా తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐటీ విద్యార్థులకు ఉద్యోగాలు



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల చైర్మన్ కృష్ణ, తదితరులు

ఖమ్మం సహకారనగర్: ప్రముఖ కంపెనీ ఏఎస్‌సీ ఇంటర్నేషనల్ బెంగుళూర్ క్యాంపస్ డ్రైవ్‌లో తమ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం ఈమేరకు కళాశాలలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. సివిల్, ఈఈఈ, మెకానికల్ విభాగాలకు చెందిన విద్యార్థులు 112 మంది హాజరు కాగా సివిల్ నుంచి తొమ్మిది, ఈఈఈ నుంచి ముగ్గురు, మెకానికల్ నుంచి ముగ్గురు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. కాగా, వీరికి వార్షిక వేతనం కింద రూ.5 లక్షల ప్యాకేజీ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, కంపెనీ బాధ్యులు మహ్మద్ హారున్ తదితరులు పాల్గొన్నారు.

‘నట్టలతో జీవాల్లో ఎదుగుదల లోపం’

నేలకొండపల్లి: జీవాలలో నట్టల వలన ఎదుగుదల లోపిస్తుందని పశు సంవర్థక శాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ బి.శ్రీనివాసరావు సూచించారు. మండల కేంద్రంలో బుధవారం జీవాలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జీవాలకు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ.. రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, మండల పశు వైద్యాధికారి టి.సంజయ్‌రెడ్డి, గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు కురాకుల నాగేశ్వరరావు, కె.వెంకన్న, మల్లయ్య, సత్యనారాయణ, మేట్టెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏ మృతి

నేలకొండపల్లి: మండలంలోని అనాసాగారం గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ సహాయకుడు(వీఆర్‌ఏ) డి.గురుస్వామి(52) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని నేలకొండపల్లి తహసీల్దార్ దారా ప్రసాద్ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ప్రభుత్వం తరఫున రూ.20 వేల ఆర్థిక సాయమందించారు. మృతుడుకి భార్య, కుమారుడు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుడు, సంఘం నాయకుడు బోయినపల్లి ఆది, పసుపులేటి సైదులు, సోందుమియా, డి.నాగుల్‌మీరా, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‘వేడి’..

మూతబడిన అంగన్‌వాడీ కేంద్రాలు

- సమస్యలు పరిష్కారానికి ఆందోళన బాట పట్టిన అంగన్‌వాడీలు
- మూడు రోజుల పాటు సమ్మె
- సీఎం హామీలు అమలు చేయాలని డిమాండ్



నేలకొండపల్లిలో మూసివేసిన అంగన్‌వాడీ కేంద్రం

ఏళ్ల తరబడి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కారించాలని వేడుకుంటున్నా.. ప్రభుత్వం దాట వేస్తూ కాలం వెళ్లదీస్తోంది. దీంతో సహనం కోల్పోయిన అంగన్‌వాడీలు ఏకంగా అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేసి ఆందోళన బాట పట్టారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం పాలేరు నియోజకవర్గంలో అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు వారి సమస్యలపై మూడు రోజుల పాటు సమ్మె చేయనున్నారు. దీనిలో భాగంగా నూతన జాతీయ విద్యా విధానం రద్దు, ఉద్యోగుల క్రమబద్ధీకరణ, కనీస వేతనాలు, పింఛన్లు, ఉద్యోగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ.. అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె చేస్తున్నారు.



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

నేలకొండపల్లి: పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లో మొత్తం 11 సెక్టార్లు ఉన్నాయి. దీనిలో దాదాపు 294 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా.. వీటిలో 294 మంది అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు పని చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో భాగంగా తొలుత సమస్యల పరిష్కారం కోసం 13 రోజుల పాటు సమ్మె చేపట్టారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక మార్లు ఆందోళనలు చేపట్టగా.. సీఎం కేసీఆర్ ఉద్యోగులను ప్రగతి భవన్‌కు పిలిపించి పలు హామీలు ఇచ్చారు.

అమలు కానీ హామీలు..

ప్రగతిభవన్‌లో కేసీఆర్ అంగన్‌వాడీ వర్కర్స్ అనే పదం తొలిగించి టీచర్‌గా మార్చారు. పేరు మార్పుతో ఉపాధ్యాయులు మాదిరిగానే తమ జీవితాలు బాగుపడుతాయని భావించిన అంగన్‌వాడీల కలలు ఆవిరై పోయాయి. అంతేకాక పలువురు సిబ్బంది, కేంద్రం సైతం ఐసీడీఎస్ అందించే నిధుల్లో కోత విధించారు. లబ్ధిదారుకుల మెరుగైన సేవలు అందించలేకపోతున్నామని సిబ్బంది వాపోతున్నారు.

సంక్షేమ పథకాలకు అనర్హత..

అంగన్‌వాడీ ఉద్యోగులు అనే నేపంతో ఆసరా పింఛన్, కల్యాణలక్ష్మి పథకం లాంటి మరెన్నో ప్రభుత్వ పథకాలు తమకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2017 నుంచి టీఏ, డీఏలు ఇంక్రిమెంట్లు, అలవెన్స్‌లతో పాటు 2018లో కేంద్రం పెంచిన వేతనాలు నేటికీ చెల్లించటం లేదని వాపోతున్నారు. మరోవైపు ఏళ్ల తరబడి ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకపోవటంతో తమపై పని ఒత్తిడి పెరుగుతుందని.. తక్షణమే నూతన నియామకాలు చేపట్టాలని సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ తీరు మారాలి..



అంగన్‌వాడీ టీచర్లు, సహాయకుల పట్ల ప్రభుత్వం తీరు మారాలి. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. లేకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తాం. ఎనిమిదేళ్ల నుంచి ఆశగా ఎదురుచూస్తున్నాం. కానీ, ప్రభుత్వం తీరు మారటం లేదు. ఇప్పటికైనా న్యాయమైన కోర్కెలను వెంటనే అమలు చేయాలి.

– కల్పన, రాజేశ్వరపురం, అంగన్‌వాడీ టీచర్

ప్రత్యక్ష పోరు సాగిస్తాం..



ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకుంటే దశల వారీగా పోరాటాలు చేస్తాం. అప్పటికీ దిగిరాకపోతే ప్రత్యక్ష పోరును సాగిస్తాం. కలెక్టర్ కార్యాలయం వద్ద వంటా–వార్పు తదితర నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యచరణ రూపొందించాం.

– బి.కోటేశ్వరీ, అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు

కేంద్రాలను ఎత్తివేసే కుట్ర..



అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వీరం చేసి కేంద్రాలను ఎత్తివేయాలని కుట్ర పన్నుతోంది. అన్ని శాఖల పనులను సకాలంలో సమర్థవంతంగా పనిచేసే అంగన్‌వాడీ కేంద్రాల పట్ల నిర్లక్ష్యం తగదు. వెంటనే కేంద్రాల్లో పని చేసే టీచర్లు, సహాయకుల సమస్యలను పరిష్కరించాలి.

– పగిడికత్తుల నాగేశ్వరరావు, సీటు నాయకులు, నేలకొండపల్లి

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

ఖమ్మంమయూరిసెంటర్: దేశంలో సామాన్య ప్రజల నడ్డి విరిచేలా పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ సలాం డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్ఎస్‌టీ రోడ్‌లో గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ.. రోజురోజుకు పెరుగుతున్న ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు కడుపునిండా తిండి దొరకడం కష్టమవుతున్న తరుణంలో ఇలా గ్యాస్ ధరలు పెంచడం సబబు కాదని,దీంతో ప్రజల జీవనం మరింత భారం అవుతుందని తెలిపారు. పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి యానాల సాంబశివరెడ్డి, ఎస్‌కె. చాన, భూక్యా రవీందర్, రెహమాన్, డి.సురేష్, కరీమ్, భద్రం, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎస్‌టీ రోడ్డులో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నేలకొండపల్లి: మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ వజ్జా రమ్య అధ్యక్షతన కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.జమలారెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంఘం బాధ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: మార్చి 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, విద్య ఉద్యోగ, సామాజిక అభివృద్ధి అను అంశాలపై మాల మహానాడు ఆధ్వర్యాన జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతేటి వీరభద్రం కోరారు. బుధవారం ఖమ్మంలోని అంబేడ్కర్ భవన్‌లో మహాసభల కరపత్రాలు ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో 92 శాతం ప్రైవేట్‌పరం జరగటం వలన ఉన్నత విద్యను అభ్యసించిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు నిరాశ చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తలమల్ల హుస్సేన్, లింగాల రవికుమార్, కాంతయ్య, శ్రీనివాస్, సుధాకర్, బాలకృష్ణ, గంగాధర్ రెహమాన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

‘త్రివేణి’లో ఫన్ ఫెస్ట్ సంబరం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని త్రివేణి పాఠశాలలో ఫన్ ఫెస్ట్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించినట్లు త్రివేణి–కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపుడి వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్, టూటౌన్ సీఐ సీహెచ్.శ్రీధర్ తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రమశిక్షణాయుతమైన విద్యార్థి జీవితం ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తుందన్నారు. విద్యార్థుల్లో ఉండే సృజనాత్మకత వారి నైపుణ్యాలను వెలికి తీస్తాయన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జానపద, సంప్రదాయ నృత్యాలు, నాటికలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సీఆర్వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.


పోటీ పరీక్షలకు సిద్ధం కండి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పరంజ్యోతి

నేలకొండపల్లి: విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా తయారు చేయటానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాక్షించారు. అనంతరం టాస్క్ ట్రైనర్ భాస్కర్ పలు సబ్జెక్టులపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ కో–ఆర్డినేటర్ ఎం.మాధవి, అధ్యాపకులు శ్రీనివాస్, జానకిరామారావు, కవిత, కోటమ్మ, రఫీ, వెంకటరాజం, కోటేశ్వరరావు, కె.వాణి తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్ కుమార్తె వివాహానికి చేయూత



పెళ్లి కానుక అందజేస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యాన సభ్యుడి కుమార్తె వివాహానికి ఆర్థికసాయం అందజేశారు. ఈమేరకు బుధవారం గోనే నాగేశ్వరావు – లక్ష్మి దంపతుల కుమార్తె వాగ్దేవి వివాహానికి రూ.10వేలు అందజేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు వంగాల కొండల్‌రావు తెలిపారు. యూనియన్ నాయకులు రమేష్, మురళి, శ్రీను, గంగరాజు, వెంకట్, రవి, శేషు, లాలయ్య, విజ్ఞాన్, సైదా తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి మృతిపై న్యాయ విచారణ చేపట్టాలి

ఖమ్మంరూరల్: వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల పీజీ విద్యార్థిని ధరావత్ ప్రీతి మృతిపై రాష్ట్ర హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు జి.మమత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కాచిరాజుగూడెంలో ప్రీతి మృతికి కారకుడైన సైఫ్‌ను చట్టపరంగా శిక్షించాలని కోరుతూ ప్రీతికి నివాళులర్పిస్తూ.. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రీతి మృతి పట్ల తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నందున సైఫ్‌లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలల్లో ర్యాగింగ్‌ను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోపి, సైదులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



కాచిరాజుగూడెంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

వంతెన పనులు వేగవంతం చేయాలి

కూసుమంచి: ఈశ్వరమాధారం గ్రామ సమీపంలో వాగుపై నిర్మిస్తున్న వంతెన పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం వంతెన నిర్మాణ పనులను ఆయన పరిశీలించి పనుల పురోగతిని అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి అయితే సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు రాకపోకలు సుగమం అవుతాయని, సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని చెప్పారు. ఆయన వెంట ఎంపీపీ శ్రీనివాస్ నాయక్, జక్కేపల్లి సహకార సంఘం అధ్యక్షుడు నలబోలు చంద్రారెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు చాట్ల పరుశురాం తదితరులు ఉన్నారు.

ధర్మయ్యకు నివాళి..

మండలంలోని పోచారం గ్రామానికి చెందిన తొలి ఎంపీటీసీ సల్వాది ధర్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మా కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ పుట్టా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



వంతెన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే కందాల పర్యటన

నేలకొండపల్లి: మండలంలోని గువ్వలగూడెంలో పాలేరు శాసనసభ్యుడు కందాల ఉపేందర్‌రెడ్డి బుధవారం పర్యటించారు. గువ్వలగూడెంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల ప్రతిష్ఠించిన ముత్యాలమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించి ప్రజల కోరిక మేరకు రూ.2 లక్షలను విరాళంగా అందించారు. ఈమేరకు గ్రామస్తులు కృతజ్ఞతలు ఎమ్మెల్యేకు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు వృథాకానివ్వం



నివాళులర్పిస్తున్న సంఘం బాధ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మాదిగ హక్కుల దండోర తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యాన బుధవారం ఆ సంఘ కార్యాలయంలో అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. అమరుల పోరాట స్ఫూర్తితో.. వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలను వృథాకానివ్వమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరావు, వీరస్వామి, కృష్ణ, రమేష్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ ఎదుట రైతుల నిరసన

రఘునాథపాలెం: మండల కేంద్రమైన రఘునాథపాలెం సబ్ స్టేషన్ ఎదుట కోయచలక రైతులు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలు ఎత్తివేసి తమ పంటలను కాపాడాలని, నిత్యం సరఫరా అంతరాయంతో మోటార్లు కాలిపోవడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు రిపేర్లు అవుతున్నాయని రైతులు వెల్లడించారు. ఇలా పంటలు చేతికందే సమయాన మోటార్లు సక్రమంగా నడవకపోతే ఎండిపోతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈక్రమంలో విద్యుత్‌శాఖ ఏడీ ఆందోళకారుల వద్దకు వచ్చి రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు వంకాయలపాటి సూర్యం, కేతినేని రవి, చెరుకూరి సీతారాములు, రఘుపతి, భూసయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

సమస్యలు పరిష్కరించాలని డీఈఓకు వినతి

ఖమ్మం సహకారనగర్: ప్రైవేట్ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు కొరకొప్పుల రామారావు డీఈఓ సోమశేఖర్ శర్మను కోరారు. ఈమేరకు బుధవారం డీఈఓను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలైన డబుల్ బెడ్‌రూం, హెల్త్ కార్డులు తదితర సౌకర్యాలు కల్పించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అక్షయ్‌సింగ్ చౌహాన్, ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం సమర్పిస్తున్న రామారావు

ఫొటోగ్రాఫర్‌కు జాతీయ బహుమతి



బహుమతి అందుకుంటున్న చందు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మంకు చెందిన ఫొటోగ్రాఫర్ చందుకు జాతీయ స్థాయి పురస్కారం లభించింది. వనపర్తి ఫొటోగ్రఫీ సొసైటీ ఆధ్వర్యాన పాపికొండల ప్రాంతంలో కొమ్ము, కోయ నృత్యాలు, మత్స్యకారుల జీవనశైలిపై జాతీయ స్థాయి వర్క్‌షాప్, పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చందు తీసిన చిత్రానికి బండి రాజన్‌బాబు మెమోరియల్ గోల్డ్‌మెడల్‌ను నిర్వాహకులు అందజేశారు. కాగా, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్న చందును పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తదితరులు బుధవారం అభినందించారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

ఖమ్మంరూరల్: ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు తక్షణమే వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న చేపట్టనున్న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని పీఓడబ్ల్యూ పాలేరు డివిజన్ సహాయ కార్యదర్శి బందెల లలిత తెలిపారు. బుధవారం మండలంలోని ఎంవెంకటాయపాలెంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అర్హులందరికీ అభయహస్తం పథకం అమలు చేయాలని, తొమ్మిది శాతం వడ్డీ కలిపి చెల్లించాలని పేర్కొన్నారు. 57 ఏళ్లు నిండిన వారికి ఆసరా పింఛన్ మంజూరు చేయాలని డ్వాక్రా మహిళలకు రివాల్వింగ్ ఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన సభ్యురాలి బకాయిలను రద్దు చేయాలని, సీఎస్‌టీ మహిళలకిచ్చే రాయితీ అమలు చేయాలని, ఇన్స్‌రెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఐకేపీ సిబ్బంది కిచ్చే వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించాలని, బకాయిలు వసూలు చేసిన సిబ్బందికి కమీషన్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకురాళ్లు గుడుచుట్టు వసుమతి, కె.సత్యవతి, తోట సరోజిని, మమత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కాల్వ తవ్వకానికి భూములు ఇచ్చేది లేదు..

రఘునాథపాలెం: బుగ్గవాగు ఆనకట్ట ద్వారా మండలంలోకి నీరు మళ్లించి చెరువులు నింపాలనే ఉద్దేశంతో.. బుగ్గవాడు నుంచి చేపట్టనున్న కాల్వ తవ్వకం పనులకు మా భూములు ఇవ్వమని మంచుకొండ రైతులు వాపోతున్నారు. దీని వల్ల వందలాది ఎకరాల భూములు కోల్పోవాల్సి వస్తుందని, దాని వల్ల లాభం కంటే మధ్య తరగతి రైతులకు పెద్ద మొత్తంలో నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క మంచుకొండ గ్రామంలోనే 250 మంది రైతులకు నష్టం జరుగుతుందని ప్రతిపాదన చేసిన కాల్వ తవ్వకం కోసం తమ భూములు మాత్రం ఇచ్చేది లేదంటూ రైతులు బుధవారం కలెక్టర్, జల వనరులశాఖ సీఈ శంకర్‌నాయక్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. కాగా, గత రెండు రోజులు క్రితం జలవనరులశాఖ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ఎంజాయిమెంట్ సర్వే కోసం వెళ్లినప్పుడు.. రైతులు అడ్డుకున్న విషయం తెలిసిందే. అదే సమస్యపై తమను ఇబ్బంది పెట్టొద్దంటూ రైతులు పెద్ద ఎత్తున అధికారులను కలిసి వినతి పత్రం అందజేసి వేడుకున్నారు. వినతి ఇచ్చిన వారిలో మందడపు నాగేశ్వరరావు, చెన్నుంలింగం, టి.క్రిష్ణయ్య, ఎ.నరిసింహారావు, క్రిష్ణ, సీహెచ్ లక్ష్మయ్య, పుల్లయ్య తదితరులు ఉన్నారు.



జలవనరుల శాఖ సీఈకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

నగరంలో సినిమాలు

తిరుమల	సార్
వినోద	వినరో భాగ్యము విష్ణుకథ
సాయిరాం	కోనసీమ తగ్స్
ఆదిత్య	సీల్ఫీ
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	మిరపకాయ్

– ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	26	బచ్చలికూర	2
వంకాయ	26		10
బెండకాయ	60	పాలకూర	3
పచ్చిమిర్చి	26		20
కాకర	40	చుక్కకూర	2
బోడ కాకర	40		10
బీర	56	తోటకూర	2
దొండ	34		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	40		10
గోరుచిక్కుడు	36	మెంతికూర	5
క్యాబేజీ	16		20
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	18		20
చామగడ్డ	64	పుదీన	1
క్యారెట్	22		20
క్యాప్సికం	50	–ఖమ్మం వ్యవసాయం	